సుదర్శన జ్యోతి

Sudarsana Jyothi

News Letter
Jul-Dec 2011
వార్తాలేఖ
జులై-డిసెంబర్ 2011

NOT FOR SALE

Sri Jwala Central Trust, Hyderabad  శ్రీ జ్వాలా సెంట్రల్ ట్రస్ట్, హైదరాబాద్

Vatuka Pooja Performed By His Holiness During the Maha Yagnam At Ahobilam December 2011
















SUDARSANA JYOTI

సుదర్శన జ్యోతి

July-Dec 2011 Issue

జులై డిసెంబర్ 2011 సంచిక



Sri Jwala Central Trust, Hyderabad
Room No.9, Sunshine Complex,
Lakdikapool, Hyderabad-500004
Phone : 040-23231656
Email : jwalas@gmail.com
Website : www.jwala.org

శ్రీ జ్వాలా సెంట్రల్ ట్రస్ట్
రూమ్ నం.9, సంషైన్ కాంప్లెక్స్, లకడీకపూల్,
హైదరాబాదు 500004.
ఫోన్ 040 23231656

Jwala Ahobila Malola Kroda Karanja
Bhargava Yogananda Kshatravata
Pavana Nava Moorthayaha.

The Nine Nrusimhasthalas are :-
1. Jwala Nrusimha 2. Ahobila Nrusimha
3. Malola Nrusimha 4. Kroda Nrusimha
5. Karanja Nrusimha 6. Bhargava Nrusimha
7. Yogananda Nrusimha
8. Kshatravata Nrusimha and
9. Pavana Nrusimha



అహో బిలం అహో బలం

అహో వీర్యం అహో శౌర్యం
అహో బాహు పరాక్రమః
నరసింహం పరమం దైవం
అహో బిలం అహో బలం

Aho Bilam - Aho Balam

Aho Veeryam
Aho Sauryam
Aho Bahu Parakramaha
Narasimham Param Daivam
Aho Bilam, Aho Balam

గురువాణి

"కోపం మన లోలోని అంతర్గత సమాచార వ్యవస్థనూ, లోకులతో మన ప్రవర్తన తీరునూ తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వేదనలబరువును పెంచుతుంది. కనుక, అది విడుదల చేసే శక్తిని గుర్తించి, దాని బీజాలను మన చైతన్యపు లోపలి పొరల్లో పరిణామం చెందనిచ్చేందుకు స్థిర సంకల్పంతో మనం వుంటే కోపం తన్నుకొచ్చినపుడు పల్లెత్తు మాట కూడా పలుకకూడదనీ ఏమీ చేయకూడదనీ నిశ్చయించుకుని ధ్యానమగ్నమయిన ఉచ్ఛ్వాస, నిశ్వాసలో లేదా అటూ ఇటూ పచార్లో చేస్తూ కోపాన్ని కౌగిలించుకుని దాని అంతరాంతరాలలోకి తొంగిచూస్తాము. అప్పుడు మనకు ఈ కోపం రావడానికి ఎవరు కారకులో వారిని సైతం కరుణ నిండిన కనులతోనే చూస్తాము".

ఈ అహమనేది మనిషికి ప్రప్రథమ శత్రువు. పెంపకం పేరుతో చిన్నతనం నుండి మనిషి ఈ అహంతో పెంచబడి తీర్చిదిద్దబడ్డాడు. తనని వ్యక్తిగా మనం మిగలనివ్వం. సహజంగా మనిషి ఒక అహంకారపూరితమైన జీవితం వైపు మలచబడతాడు. మనిషి తన ఎదుగుదలలో జన్మతః వచ్చిన సహజత్వాన్ని కోల్పోయి ఒక అసహజ వాతావరణంలో నిబద్ధీకరించబడతాడు. శిశువు ప్రతీ అంశంలోనూ మంచి, చెడు, చెయ్యదగినవి, చెయ్యదగనివి అంటూ అన్ని విషయాలపై ఆజ్ఞాపించబడతాడు.

క్రమేపీ తాను క్రమబద్ధీకరణతో నిబద్ధీకరించబడతాడు. నిబద్ధీకరణ మనిషిలోని వ్యక్తిత్వాన్ని చంపి మనిషిని కేవలం ఒక మూర్తిమత్వపు ప్రతీకగానే మిగులుస్తుంది. అయితే మనిషి ఈ భూమి మీదకి వచ్చిన పరమార్థం ఏమిటి? ఇలా అసహజత్వంతో తన వాళ్ళు చెప్పిన మాటలు విని సహజత్వాన్ని కోల్పోయి జీవించడమా? తాను స్వతఃసిద్ధమైన చైతన్యంతో మనిషి జీవించలేడా? తనలోని ఈ సహజ వ్యక్తిత్వాన్ని మనిషి ఎందుకు చంపుకుని తనది కాని అస్తిత్వంలో బ్రతకాలి? తనలోని స్వతఃసిద్ధమైన లక్షణాలను చంపుకుని అహంకారపూరితంగా మనిషి ఎందుకు తయారుకావాలి? అహం నిండిన మనిషి చాలా కోపిష్టి అయి తీరతాడు.

అహం నిండిన గుండె అసూయకు దారి తీస్తుంది. అహం నిండిన మనిషి అత్యాశా పరుడౌతాడు. అయితే మనిషి ఇలా మారకూడదు. తాను ఆచరిస్తోన్నది ఎందుకో ఏమిటో తెలుసుకుని మసలాలి. అంతే తప్ప ఇతరులుచెప్పిన విషయాలను తనకు తాను ప్రశ్నించకుండా ఆచరించకూడదు.

ఇతరులు చెప్పేది పాటించడానికి మనం ఈ లోకానికి వచ్చామా? లేక జీవితమొక స్వత సిద్ధమైన వైయుక్తిక అనుభవమా? మనిషి అతి సహజ సిద్ధమైన జీవితం గడిపి ప్రకృతిలో తాను కూడా ఒక భాగమేననే దృక్పథంలో జీవనాన్ని సాగించడం ద్వారా జన్మతః వచ్చిన సహజత్వాన్ని నిలుపుకోగలుగుతాడు. అపుడు శిశువు తాను సహజ సిద్ధమైన స్వభావంతో బ్రతకగలుగుతాడు. అపుడు నేర్పరితనం అతనిపై ప్రభావం చూపదు. మనమందరం చాలా గొప్ప నేర్పరులమైపోయాం. పాత పాటలనే చిలకల్లా వల్లె వేస్తుంటాం తప్ప శిశువుకు పెరుగుదలలో తన అనుభవాన్ని పొందే అవకాశాన్ని ఇవ్వం. దానితో తాను సుహృద్భావాన్ని సౌభ్రాతృత్వాన్ని మరిచి ఒక అహంకారిగా రూపుదిద్దుకుంటాడు.

సౌభ్రాతృత్వం, సహృదయత అనే భావనలు నిబద్ధీకరణతో సాధ్యవడని విషయాలు. అవి అప్రమేయంగానే మనిషి జీవితంలో వెల్లివిరియాలి. అయితే తప్ప బలవంతపు ఉద్బోధల ద్వారా చేస్తే అది మాట వినని తిరుగుబాటు ధోరణికి దారితీస్తుంది. ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతున్న విషయం ఇది. ఈ తిరస్కృతి మనిషిని సహజంగా వ్యక్తిగా బ్రతకనీయనవుడు తప్పక వచ్చి తీరుతుంది.

ఎక్కడో ఏదో జరిగితే మనలోని ఈ

తిరుగుబాటు, ఇది ఒక కులం పట్ల, మతం పట్ల నిరసనగా కాదు కానీ బలవంతాన అపాదించబడటం వల్ల వచ్చిన చిక్కు ఇది. అధికారంతో ఏదైనా సాధించగలననుకోవడం అసాధ్యమైన విషయం.

మంచి చెడూ ఎప్పుడు చర్చనీయాంశాలే మనుషులలో ఈ మంచి చెడులనేవి నాణేనికి బొమ్మా, బొరుసూ వంటివి. ఒకరికి మంచి చేస్తే, ఒకరికి చెడు జరగొచ్చు. నీవు ఒకసారి పరిపక్వత కలిగియుండొచ్చు, ఒకసారి అపరిణత మనస్కుడవై వుండవచ్చు. నీవు కొన్ని నిర్ణయాల్లో సరియైన వాడివైతే కొన్నిట్లో కాకపోవచ్చు. అదీ వ్యవస్థలో ఒక భాగమే. మంచి చెడూ రెండూ వ్యవస్థలోని భాగాలే.

నీవు పరిపూర్ణమో లేక అపరిపూర్ణమో జీవితం జీవించి అనుభవించి తెలుసుకోవలసిందే. ఒకసారి ఒప్పుగా ప్రవర్తించడానికి, ఒకసారి తప్పుగా మెసలటానికే నీవు పరిణతికి కావలసిన జీవితపు అమూల్య అనుభూతిని కోల్పోతున్నావు. లేకుంటే నీకీ పరిణతి ఎక్కడిది? నీలో ఖచ్చితంగా కోపం ఉంది. అయితే ఈ కోపాన్ని అణచుకోవడం సాధ్యమా? ఖచ్చితంగా కాదు. ఎవరైనా నేను కోపాన్ని దిగమింగానంటే అతను పెద్ద అబద్ధాలకోరు అని తెలుసుకోండి. అది బయటికి కనిపించకపోయినా లోపల ఆ ఆగ్రహం ఉండి తీరుతుంది.

కోపం అనేది వ్యవస్థలో ఒక భాగమే కనుక దానిని పూర్తిగా అణగదొక్కడమనేది అసాధ్యమైన పని అది నీ అంతరాంతరాల్లో తీరుతుంది. ఈ కోపాన్ని అణుచుకోవడానికి ఒకే ఒక్క మార్గం ఉంది అదేంటంటే నీకు కోపం వచ్చిన వెంటనే నీవా ఆగ్రహం నుండి బయటపడి గమనించడం ప్రారంభించు. నీవు చూస్తుండగానే ఆ కోపం చల్లారిపోతుంది. అలాగే నీ అహాన్ని నీవు గమనించే కొద్దీ అది నిష్క్రమిస్తుంది. ఇది నిజం. అయితే పుట్టుక నుండీ కూడా మనిషి ఈ అహాన్ని, అహంకారాన్ని, అసూయని ప్రేమిస్తూ అదే దారిలో వెళ్లడే తప్ప ప్రేమని, సుహృద్భావాన్ని అలవరచుకోడు. ఒకవేళ ప్రేమించినా ఏదో ఒక కుంటిసాకులు చెపుతూనే వుంటాడు. 'నిన్ను ప్రేమిస్తున్నాడు' అని ఎవరైనా చెప్పినట్లైతే తను ఆ ఒక్క మనిషినే ప్రేమిస్తున్నట్లు అంతే అందర్నీ కాదు. 'నేను ప్రేమిస్తున్నాను' అన్నది సరియైన వ్యాఖ్యానం. కేవలం ఒక్క మనిషిని ప్రేమించలేం సర్వమానవాళిని ప్రేమించాలి. నీవు ఒకే వ్యక్తిని ప్రేమిస్తున్నావు అన్నది సరియైన మాట కాదు అది ఆ నిమిషానికే పరిమితం, నీ భవిష్యత్తులో ఏం జరుగుతుందో నిర్దిష్టంగా తెలీదు. ప్రేమ చాలా శక్తివంతమైనది.

'ప్రేమ' అహం కంటే, ఆశ కంటే, అన్నింటికంటే కూడా చాలా శక్తివంతమైనది. మనలోని అహానికి, అహంకారానికి అన్నిటికీ సమాధానం ఈ 'ప్రేమ'. అయితే ఈ ప్రేమను మనిషి అలవరచుకోవడం ఎలా? మనిషి తన ఆగ్రహాన్ని గమనిస్తూ ఉంటే అది ఎలా నిష్క్రమిస్తుందో అప్పుడు ఈ స్థానంలోకి ప్రేమ ప్రవేశిస్తుంది. కోపం వచ్చి వెళ్తూ వుంటుంది. దాని గురించి నీవు పట్టించుకోనక్కర లేదు. అహం గాని, అభిజాత్యం గాని నీవు గమనిస్తుండగానే వచ్చి సమసిపోతాయి. ఈ అహం, అభిజాత్యం రెండూ అతి దగ్గర బంధువులు. అహం ఉన్నచోట అభిజాత్యం మద్దతు ఇస్తుంది. అలాగే అభిజాత్యానికి అహం ఎప్పుడూ తోడ్పడుతూ వుంటుంది. అహం, అభిజాత్యం మేనత్త మేనమామ పిల్లల్లా ఒకదానిని మరొకటి సమర్థిస్తూనే ఉంటాయి. అయితే చిన్ననాటి నుండి మనిషి నిబద్ధీకరణకు గురయి ఈ అహాన్ని పెంపొందించుకుంటాడు.

ఈ అహమనేది మరేదోకాదు అనవసర దర్పం. బాహ్యపు మనిషి తనలోని అంతర్ మానవుని పట్టించుకోడు. ఈ అంతర్ మానవుడు విశ్వతాత్వికుడు. ఈ బాహ్యపు మానవుడు అలంకారప్రాయుడు, అహంకారి. పూర్వకాలంలో ఈ రెంటినీ జయించిన మహనీయులున్నారని విన్నాం. ఒక గ్రామానికి దగ్గరలో ఒక సాధువు నివసించేవాడట. ఆ వూరి ప్రజలంతా అతనికి మొక్కి మీరు మా గ్రామంలో ఉండడమే మహద్భాగ్యమని నమస్కరించేవారట. అయితే ఒక రోజు ఆ వూరిలోని ఒక అమ్మాయి ఒక బిడ్డను ప్రసవించింది.

ఆ ఊరివారంతా ఆ బిడ్డకి తండ్రి ఎవరని అడిగితే ఆ అమ్మాయి ఆ సాధువునే చూపింది. అప్పుడందరూ ఆ బిడ్డను, ఆ అమ్మాయిని తీసుకెళ్లి ఆ సాధువుని కొట్టి ఆ బిడ్డనూ, ఆ పిల్లనూ పోషించే భారం నీదేలెమ్మని వదిలి వచ్చేశారు. ఇన్ని జరిగినా ఆ సాధువు మాత్రం పెదవి మెదపలేదు.

ఆ బిడ్డ హఠాత్తుగా ఆకలితో ఏడ్వడం ప్రారంభించింది. ఆ సాధువు ఆ బిడ్డను తీసుకొని ఇంటింటికి వెళ్లి పాలు అడిగాడు. అయితే ఎవ్వరూ ఇవ్వలేదు. ఇంతలో ఆ బిడ్డ తండ్రి అయిన యువకుడు తన తప్పు తాను తెలుసుకొని వచ్చి తన భార్యనూ, బిడ్డనూ తీసుకొనిపోయాడు. అప్పుడా ఊరి ప్రజలు ఆ సాధువుకి సాష్టాంగ నమస్కారాలు చేసి మన్నించమని వేడుకొన్నారు. వాళ్లాయననడిగారు మేము సరే తప్పు చేశాం మరి మీరెందుకా చెయ్యని తప్పుని నెత్తి మీద వేసుకున్నారు? అని. అప్పుడాయన "నేను ఏ మాటా మాట్లాడకముందే అనుమానంతో ఆగ్రహంతో విచక్షణ కోల్పోయి మీరు నా కుటీరాన్ని కాల్చివేశారు. ఇక నేను కాదు ఆ తప్పు చేసింది అని చెప్పి వుంటే మీ అనుమానం మరొక నలుగురైదుగురి వైపు మళ్లి వుండేది. మీరు వారి ఇళ్లు కూడా కాల్చేసి ఉండేవారు, కదా! ఉన్మాదులతో వాదించి ఏమి ప్రయోజనం? మీరు నన్ను మంచివాడన్నా, చెడ్డవాడని నిందించినా నాకు ఏ బాధా లేదు. నాకు మీరిచ్చే దూషణ భూషణాల అవసరం లేదు మీ ప్రశంసా పత్రాలతో నాకు పనిలేదు అన్నాడు.

అవును, ఎవరైనా నిన్ను తెలివైన వాడివని పొగిడితే దానర్థం వాడొక వాజమ్మని. కాకుంటే నిన్నెందుకు మెచ్చుకుంటాడు. తనకన్నా నీవు గొప్ప మేధావినని వాడు పొగిడితే దానికి నీవు మురిసిపోవడం అంటే నీవొక వెర్రివాడిచ్చిన ప్రశంసాపత్రాన్ని స్వీకరించినట్లన్నమాట. దానికి విలువేముంది. గురువులకివేవి అక్కరలేదు. సర్వసంగపరిత్యాగులకే సత్కారాలు అవసరం లేవు. వారు మీ దూషణ భూషణ తిరస్కారాలన్నింటికీ అతీతులు. అహంకార రహితులు. నిన్నెవరైనా వచ్చి నిందారోపణ చేశారు. నువ్వేం చేస్తావు సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తావు.

ఒకసారి ఎవరో ఒకామె బుద్ధునిపై అరవటం మొదలెట్టింది. ఆయన ఆ నిందా వాక్యాలన్నిటినీ వింటూ మూడు గంటలు కూర్చున్నాడు. తర్వాత చెప్పారు నేను ఆరు గంటలకి ఒకచోట ఉపన్యాసమివ్వాలి అది ఎనిమిది గంటలకు పూర్తవుతుంది. అప్పుడు మళ్లీ నేను వచ్చి కూర్చుని వింటాను. అప్పుడామె ఎలాంటి మనిషివయ్యా నీవు? నేనేమైనా నిన్ను స్తుతిస్తున్నానా, శపిస్తున్నాను. కానీ, అయినా నువ్వు దేనికీ సమాధానమివ్వవే, ఏమైంది నీకు? అంది. అప్పుడు బుద్ధుడిలా అన్నాడు "నీకు నన్ను శపించాలనిపించింది పర్వాలేదు, శపించు, నీకు నేనో అవకాశమిచ్చాను. అయితే నీవు వేసిన నిందలన్నీ నేను స్వీకరిస్తున్నానని ఎందుకనుకుంటావు. నీవు విసిరేసిన చెత్తని నేను తాకనైనా లేదు. అది నాది కానపుడు నేనెందుకు ప్రతిస్పందించాలి. ఆ అవసరమేముంది? నేను సానుభూతి పరుణ్ణే గాని ప్రతిస్పందించే వాడిని కాను". అవును, సానుభూతికి, ప్రతిస్పందనకు చాలా బేధముంది.

ఈ సానుభూతికి, ప్రతిస్పందనకూ మధ్య తేడా తెల్సుకున్నవాడే అహంకార రహితుడు. వాడే సంపూర్ణవ్యక్తి. తాను ఏం చేసినా ఏం భాషించినా అవి అసహజాలు కాక అతని హృదయాంతరాళం నుండి వచ్చినవి. అవి తన చైతన్యం నుండి ఆవిర్భవించి సాధికారంగా వెలువడతాయి. తనని ఏమీ చెప్పమని వ్రాయమని అడగక్కరలేదు. ఇక తానేం మాట్లాడినా అది తన అంతర్గత జీవితపు అనుభవాల నుండి వస్తుంది. అలాంటి వ్యక్తి ఎప్పుడూ అహంకార రహితుడే. తాను మూర్తిమత్వపు ఏ ముసుగూ కప్పుకోనక్కరలేదు. పరిపూర్ణ మానవునిగా ఆవిర్భవిస్తాడు. అటువంటి వ్యక్తి ధీశాలి, ధీరోదాత్తుడు. తాను ఒక్కో సమయంలో మౌనం వహిస్తాడు. అయితే అతని మౌనం సమాధానం చెప్పలేకకాదు అది తన మహనీయత అని మనం గుర్తించాలి.

ముల్లా నసీరుద్దీన్ గారిని ఒక సభలో పొగ్డానమన్నారట. ఆయన అందుకు వెంటనే

అంగీకరించాడు. అప్పుడెవరో అన్నారు ముల్లా వారు నిన్నక్కడ చాలా కష్టతరమైన ప్రశ్నలు వేస్తారు అని. అయితే ముల్లా చాలా తెలివైనవాడు వెళ్ళీ వెళ్ళగానే సభాసదులను చూసి ప్రశ్నించాడు నేనిక్కడ ఏం చెప్పడానికి వచ్చానో మీకు తెలుసా? అప్పుడు వాళ్లంతా ఏమీ తెలియదన్నారు. నేనిక్కడికి వచ్చిన కారణం మీకు తెలియనప్పుడు ఇక నేను మాట్లాడి ఏం ప్రయోజనం అని లేచి చక్కాపోయాడట. వెను వెంటనే వాళ్లాయనను పిలిచి మళ్లీ ప్రసంగించమని బ్రతిమిలాడేరు.

నేను ఇక్కడికి వచ్చిన కారణం మీకందరికీ తెలుసా? మళ్లీ అడిగాడు ముల్లా. తెలుసు అన్నారు ఏకగ్రీవంగా అందరూ. మీకన్నీ తెలిసిన తర్వాత మరి నేనిక్కడ మాట్లాడటమెందుకని మళ్ళీ వెళ్ళిపోయాడు. అయితే ఇలా కాదని ఈసారి మళ్లీ బ్రతిమాలి మళ్లీ వేదిక మీదకు పిలిచారు. మళ్లీ అదే ప్రశ్న వేసాడు ముల్లా. ఈసారి సగం మంది తెలుసని, సగం మంది తెలియదని చెప్పారు. అప్పుడు ముల్లా అయితే ఈ తెలిసిన సగం మందీ తెలియని వాళ్లకు తెలియచెప్పండని చక్కాపోయాడు. సూఫీ జ్ఞానులు నిరాడంబర జీవులు. వారిలో అహంకారం, అభిజాత్యం వీటి ఛాయలే కనబడవు.

క్రీస్తునే తీసుకోండి అతను ప్రేమ స్వరూపుడు. అహంకార రహితుడు. తనను నిర్దాక్షిణ్యంగా శిలువ వేసినప్పటికీ తన ప్రేమ సందేశాన్నే వెలిబుచ్చాడు (I) (నేను) శిలువ ఆకారం ఇంగ్లీషు అక్షరం (I)ని పోలి వుంటుంది. దీని అర్థమేమంటే ఈ (I) నేను అనే భావనని పూర్తిగా తొలగించుకోవాలి. దీని ద్వారా క్రీస్తు ఇచ్చిన సందేశం అదే నీలోని అహాన్ని చంపుకోమని. నీ మూర్తిమత్వాన్ని వదిలి నీ అసలైన వ్యక్తిత్వాన్ని నిలుపుకోమని. కేవలం ఒక వ్యక్తిగా మాత్రమే నీవు శిలువ ధరించే ధీమంతుడవు కాగలవు. ప్రతి యుగంలోనూ ఎన్నో అవతారాలున్నాయి. ఈ చైతన్యం ఎన్నో రూపాలుగా జన్మిస్తుంది. అయితే అన్ని జన్మలలోనూ అహంకార రహితంగానే జీవిస్తుంది. ఒక విశిష్టమైన వ్యక్తిత్వంలో జీవిస్తుంది. మూర్తిమత్వపు ముసుగుకప్పుకున్న మనిషి ధైర్యవంతుడు కాగలడు. జీవితంలోని దేన్నైనా యధాతథంగా స్వీకరించగలిగి బ్రతికినవాడే నిజమైన మనిషి. జీవన స్వీకృతి నిన్ను భగవంతునికి దగ్గర చేస్తుంది. జీవితాన్ని యధా రూపంలో ఎదుర్కోవడానికి మనిషికి చాలా ధైర్యం కావాలి. జీవితంలో ఎన్నో అనుభవాలు ఎదురౌతాయి. మంచివి, చెడ్డవి కూడా. 'అనుభూతి' అనేది ఒక దివ్యమైన పదం. రేపటి గురించి ఆలోచించకుండా నేటిలో నీవు బ్రతికితే అప్పుడు ప్రతిరేపు నేడు కాగలదు. 'నేడు' అనే ప్రాతిపదికపై జీవితాన్ని సాగించలేని వాడి జీవనం దుర్భరమౌతుంది.

మనసు, అహంకారాలు రెండూ ఎల్లప్పుడూ అనుసంధానాలు. మనసు చాలా మాయ చేస్తుంది. అది ఎల్లప్పుడు ఆలోచిస్తూనే వుంటుంది. గతం, భవిష్యత్తుల గురించి ఆలోచిస్తే నీవు వర్తమానంలో బ్రతుకజాలవు. ఎందుకంటే వర్తమానం గూర్చి ఆలోచించడమనే భావనే లేదు. నీవు వర్తమానంలో చరిస్తున్నపుడిక వర్తమానం గూర్చి ఆలోచించడమనే ప్రసక్తి రాదు.

ఆలోచనంటూ వుంటే అది గతం గూర్చి గాని, భవిష్యత్తు గూర్చి గాని అయ్యుండాలి తప్ప వర్తమానం గూర్చి అయ్యే అవకాశం లేదు. అంటే మనసు అనే భావనే లేనట్లు లెక్క. అందుకే తావో తత్వజ్ఞానులు ఆలోచనారాహిత్యాన్ని 'మనోశూన్యత' అని పిలిచేవారు. నీ మనసు నిర్మలంగా వుండి ఖాళీగా వుండకపోతే చైతన్యమనే ప్రాతిపదికని నీవు దర్శించలేవు. భగవంతుడు సర్వాంతర్యామి. ఆయనకు నీకు అతి సామీప్యం వుంది. జీవితానికి కేంద్రబిందువు భగవంతుడే. అందుకే హిందువులు దేవుని 'అంతర్యామి' అన్నారు. నీవు నీ అహాన్ని త్యజించినపుడు ఈ సత్యాన్ని దర్శించగలవు. నీలో అహం ఉన్నన్నాళ్ళు దాన్నంటిపెట్టుకుని అసూయ, దురాశ, దుఃఖం అన్నీ తప్పక వుంటాయి.

GURUVANI

Don't force your self. Somehow I feel that once should not be forced to do anything. Anything ! To me life is choice-less. For me I have no way out. But you have a choice. Thats what you feel (Guruji smiles). I don't want you to go against your own wishes. We are not the owner of thoughts. The thoughts keep coming and going. Life is like a tree. There are different branches in the tree. These different branches are different layers of mind. Thoughts are the birds. Some thoughts are there right from the younger days. They build a nest. They have their siblings. Everything is carried on. Some thoughts occasionally come, some birds occasionally come and go. Some thoughts never come to you. Some thoughts never come to the tree. As the top of the tree touches the heaven, the roots would have touched the hell. So life is today here between hell and heaven. This is the concept of Life. We are very very depressed sometimes because the roots are firm - the hell is firm, whereas the heaven is free. So we long for the heaven - that freedom. Whereas we are rooted in the hell. This is the fact of day-to-day life.

Don't worry about it. Never force yourself to do anything, how-so-ever good it may be. How-so-ever good it may be don't force yourself. How-so-ever bad it may be, if you want to taste it - taste it! Have that experience. Transcendence is impossible through avoidance. Suppression is not transcendence. If you live with it, then you can transcend. In India, people have been taught to suppress. That is not transcendance. It is not possible. Every thought of yours is very divine. It may be a serene thought or an in-serene thought, but it is from the Lord. We are not the owners (of thoughts), we are not the doers. Lord is the doer.

Ultimately, we have been given the opportunity to participate in the concept of life.

We have to learn to observe & witness things.

You should observe - Not debate,

Even if you debate - Do not conclude,

Even if you conclude - Do not judge,

Even if you judge - Do not deliver,

This is the concept of life.

Have the discriminative power, but don't discriminate. Don't worry about anything. Ultimately, faith is the root cause of existence. Without faith, life becomes suicidal. I won't say , "Don't live with desires". I will say, "Live with desires". Unless you live with desires, you will not know how to cross desires. We should learn to live with everything. Ultimately that is the experience. That is where you are raising from one level of consciousness to another.

People around you may say many things. Suppose, you are traveling from Hyderabad to Bangalore, you have to cross the Ring-Road, Jedcherla, Kurnool, Gooty, Anantapur, Chikballapur, Yallakatta and then you reach Bangalore.

When you ask someone a question about current situation in Bangalore, the person nearer to Bangalore (Nearer to truth) will reveal something. Whereas, a person who is in Kurnool will give an another answer. A person who is in Anantapur will give his own answer. Different answers will come from different people depending on their level of consciousness. Don't come and ask me, "Guruji, that Guru says like this, but how come you say something different ?" It is up to you. You are inside the fire and I am out side the fire. It is easy for me to advice, but difficult for you to practice. This is the truth.

Any Master or Guru, says certain things at His level of consciousness. Many a times, we will not be able to understand. We conclude our own meaning for it. At best, the Masters can communicate. It is up to you to understand. You must have the Grace of the Lord to understand the Master's statements. Every statement will be pregnant with a lot of meaning.

I teach being practical. I teach present life. I am neither bothered about yesterday nor bothered about tomorrow. I just talk about present. I talk about this moment. One should enjoy the present. That is why it is called PRESENT (gift). To understand the present one must be gifted. No doubt, it is Pre-Sent. Don't worry about it. That is Lord's worry. It is not your worry. Don't worry about anything in life.

We should know how to hold things, we should also know how to drop things in life. All of us know how to hold things, but we do not know how to drop. This is our problem. The Master teaches you to hold. He also teaches you to drop. At best, the Master can only teach, it is for you to practice. Ultimately, nothing comes with you. You go alone. Family doesn't come, friends do not come, nobody comes. Only the Lord comes. That is your own pure soul. He carries you through. Lord is called "Marga Bandhu". What is this name - "Marga Bandhu" ? He is your friend (Bandhu), during your ultimate journey. He alone comes with you and shows you the way. When the Lord is there with you, you need not fear anything. Live a fearless life. Have a don't bother attitude towards life. That will teach you a greater sense of responsibility. Nobody can understand this. You are confused that I am asking you to have a don't bother attitude and at the same time ask you to be responsible. You will know when you practice it. We need not demonstrate our responsible nature to anybody. It is more internal. It is an inner sadhana. Don't worry whether anybody calls you responsible or irresponsible. Neither we need any praises, nor we care any curses. We won't be bothered.

There is a barometer already inside you. It guides you. The inner voice will start speaking to you, once you are closeted with

యాదగిరిగుట్ట క్షేత్రం

శ్రీ నరసింహా స్వామి వారి పుణ్యక్షేత్రాలు మన రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటిగా మహా మహిమాన్వితమైనదిగా పేరుపొందిన క్షేత్రము యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం ఒకటి. ఇందులో శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి స్వయం వ్యక్తంగా ఆవిర్భవించి ఉన్నారు.

చాలాకాలం క్రింద శ్రీ ఋష్యశృంగి మహార్షి తనయుడు శ్రీ యాదమహర్షి ఆంజనేయ స్వామి వారి అనుగ్రహంతో జ్వాలా నరసింహా స్వామిని సేవించాలనే ఆర్తిచేత బ్రహ్మాండమైన తపస్సు చేసాడు. వారి అచంచలమైన తీవ్ర భక్తికి హర్షించిన స్వామి వారు పంచరూపాలతో ఆవిర్భవించినారు. వారే జ్వాలా నరసింహస్వామి, యోగానంద నరసింహస్వామి, ఉగ్ర నరసింహా స్వామి, గండభేరుండ నరసింహా స్వామి, లక్ష్మీనరసింహ స్వామి. అప్పుడు బ్రహ్మాది దేవతలు, మహర్షులు స్వామిని ఈ లోకంలో వేంచేసి యుండి ధర్మరక్షణ, దుష్టశిక్షణ శిష్టపరిని చేయాలని ప్రార్థించారు. వారి ప్రార్థనలను మన్నించి స్వామి ఆయా రూపాలలో ఇక్కడ కొలువు దీరారు. అప్పటి నుండి ఈ క్షేత్రంలో మహర్షులు స్వామిని ఆరాధించుచున్నట్లు స్కాంద పురాణంలో చెప్పబడినది. ఇందుకు దృష్టాంతముమగా రాత్రి సమయమందు గంటల ధ్వనులు వినినవారు, పూజా పుష్పాక్షతలను చూచినవారు ఉన్నారు. అప్పటి నుంచి ఇది 'ఋషి ఆరాధనా' క్షేత్రంగా పిలువబడుచున్నది. అప్పటి నుండి యాదమహర్షి పేరు మీద ఈ క్షేత్రములో యాదగిరిగుట్టగా పిలువ బడుచున్నది. గుట్ట అనగా కొండ అని అర్థము.

రెండు శిలాఫలకముల మధ్య ఈ జ్వాలా నరసింహ స్వామి వారు దర్శనమిచ్చును. భక్తుల ఈతిబాధలు, గ్రహబాధలు, దీర్ఘ రోగాలు వంటి ఎటువంటి కార్యములనైనను మంత్ర, యంత్ర ఔషధము చేతను, మంత్రదండము చేత శస్త్రచికిత్స చేసి స్వప్నమునందు ప్రత్యక్షంగా దర్శనమిచ్చి ఎంతో మంది భక్తులను ఉద్ధరింప చేస్తున్నారు. ఇచ్చట క్షేత్ర పాలకులు శ్రీ ఆంజనేయ స్వామి వారు. ఇచ్చటి స్వామి వారి పుష్కరిణిని "విష్ణుకుండము" అని అంటారు. శ్రీ స్వామి వారి ఆలయ ప్రాంగణములోనే శ్రీ ఆండాళ్ అమ్మవారు, ఆళ్వారు, ఆంజనేయ స్వామి వారు కూడా ఉన్నారు.

ఈ క్షేత్రము హైదరాబాద్‌కు 60 కి.మీ.ల దూరంలో ఉంది. హైదరాబాద్-సికింద్రాబాద్ నుంచి ప్రతి పదిహేను నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం కలదు.

ఉగ్రం వీరం మహావిష్ణుం
జ్వలంతం సర్వతోముఖం
నృసింహం భీషణం భద్రం
మృత్యుమృత్యు నమామ్యహం

Yadagirigutta Temple



There are many pilgrimages of Lord Nrusimha Swamy in our state. One such sacred temple is Yadagirigutta Sri Lakshmi Nrusimha Swamy which is a swayambhu murthy.

In the ancient times Sri Rushya Shrunga Maharishi's son, Yaada Maharshi, with the blessing of Lord Hanuman did a penance as he wanted to serve Jwala Nrusimha Swamy. Pleased with his sincerity and devotion the Lord presented himself and this place took the name Yadagiritutta (gutta in telugu means hills). Nrusimha is present here in five forms : Jwala Nrusimha Swamy, Yogananda Nrusimha Swamy, Ugra Nrusimha Swamy, Ganda Bherunda Nrusimha Swamy and Lakshmi Nrusimha Swamy. All the Gods including Brahma and the Rishis prayed to the Lord that he should stay in this world and be the saviour of dharma and punish the evil. Pleased with their prayers, the Lord made this hill as His abode and gives His darshan to the devotees who come here.

As per the Skandapuranam Maharishis offer their prayers to the Lord at this place. The sounds of bells at night and presence of flowers stand as a testimony to this wonder. Hence this place is also known as "Rishi Aradhana Kshetra".

The Lord Jwala Nrusimha Swamy idol can be seen between two rocks and he is known to cure all the diseases of the devotees and get them rid of any kind of worries. There is a belief that this Lord cures by mantra, yantra and mantradanda.


The Kshetrapalaka is Sri Anjaneya Swamy and the pushkarini here is known as Vishnukundam. In the temple premises Goddess Aandal, Alwar and Anjaneya Swamy are also also seen.

Yadagirigutta is at a distance of 60 kms. from Hyderabad. There are buses available from Secunderabad every fifteen minutes. It is very convenient and well connected by road to visit this Punyakshetram.

Ugram Veeram Maha Vishnum
Jwalantam Sarvatho Mukham
Nrusimham Bheeshanam Badram
Mruthyu Mruthyum Namamyaham

Construction Of The Maha

Sri Maha Nrusimha Maha Sudarsana Dhanvantri Samputita Sri Amrita Narayana Saptarishi G



agasala With 129 Kundams

'rayoga Maha Yagnam, 97th in series from Dec 20th 2010 to Dec 27st 2010, at Ahobilam, AP, INDIA

A1	Surya Kundam
B	Sahasrara Kundams
C	Narayana Kundams
D	Vasudeva Kundams
E	Matruka Kanya Kundams
F	Annushtup Kundams
G	Pitru Kundams
H1-H4	Chaturveda Devata
A2	Sukra Kundam
A3	Chandra Kundam
A4	Kuja Kundam
A5	Rahu Kundam
A6	Saturn Kundam
A7	Ketu Kundam
A8	Guru Kundam
A9	Budha Kundam
i	Adi Varaha Kundam
L	Kshetrapala
SR1-SR7	Sapta Rishi Kundams
M	Ganapati Kundam
N	Subrahmanya Kundam
O	Durga Kundam
J1 to J9	9 Solid Platforms
J10	1 Solid Platform
Q	Mandalam
P	Platform for Saligrams



Sri Jwala Central Trust,
శ్రీ జ్వాలా సెంట్రల్ ట్రస్ట్,
Sri Jwala Trust,
శ్రీ జ్వాలా ట్రస్ట్,

The construction of the Maha-Yagasaala for the Maha-Yagnam, is itself a huge task. We thank on behalf of Sri Guruji, all the devotees who have contributed their might in terms of their contributions, efforts, skills and sacrifices to give a tangible shape to the Maha-Yagasala.

This is a pious place where Sri Guruji, along with hundreds of vedic scholars, is going to pray for each and every one of us. His prayers are going to be for our health, harmony and prosperity.

The Yagasala geographical coordinates is decided by Sri Guruji, according to a "Prashna-Bhavam". Subsequently, the exact spot is decided considering the Bhumi-Suddhi and Vastu factors. 3 months prior to the MahaYagnam, the construction work is started. The land is leveled. The kundams are placed and constructed in the form of a mystical yantra shape. The depth below the ground and circumference of each kundams is according to the vedic scriptures. Specific kundams have interesting shapes. For example Sanaiswara (Saturn) Kundam is in the shape of a 'Bow& Arrow'. The task ahead is huge. The current Yagasala actually is about 3 acres of land. The expenditure too is huge towards men and material. The rent paid for the acquired land, 3 months of wages for different contractors, engineers and laborers, tons of sand, cow dung, hundreds of bamboos, lakhs of bricks etc. The whole yagasala gets a roof made of mats and bamboo. Each and every kundam is first smeared with cow dung and then with turmeric. The ladies decorate the kundams with flowers and kumkum. They also paint pictures depicting incidents from the epics.

The unseen and unknown part is the enormous effort which goes into supervising the construction, getting the necessary permissions, coordinating with different authorities like temples, municipal, police, fire, local leaders etc. It is the blessings of Guruji, that all the things fall in place at the right time, to create such a beautiful Yagasaala.

The completed Yagasala is the beginning of a whole new chapter - **The Maha Yagnam itself by Guruji.** Tons and tons of fire wood, infact specific varieties of wood are offered in each Kundam according to the Navagraha preferences. There are hundreds of varieties of offerings going in to the fire. Different varieties of delicacies are prepared and offered into the fire, all the days. Special cooks are designated to cook exclusively for the Vedic pundits, devotees and for the Yagna-Purusha. There is a strict dress code to be observed when entering the Yagasala. Ladies sarees and gents are required to wear dhotis.

Four days of Mantra, Tantra and Yantra Pratishta with Suhasini Pooja and Vatuka Pooja, followed by three days of fire worship. A total of 1008 kalasams are placed on different platforms amidst the kundams. The kalasams contain holy water, which would be charged with all the positive vibrations generated as the yagnam is performed. This water is used to bathe the idols on the last day as Sahasra Kalasabhishekam. This water is also given to devotees as teertham.

ఎవరు గెలుస్తారు?

ధ్యానంలోంచి నెమ్మదిగా కళ్ళు తెరచి సంభాషించ సాగాడు "గురువు"

"మనలో నిత్యం రెండు శక్తులు నిరంతర, పోరాటం జరుపుతూ ఉంటాయి". ఒక శక్తి కోపం అసూయ, ఓర్వలేనితనం, బాధ, విచారం, దుఃఖం, తిరుగుబాటుతనం, చాడీలు చెప్పడం, ఆడంబరం యిత్యాది గుణాలతో వుంటుంది.

రెండవశక్తి – నిరాడంబరం, ఆనందం, దయ, కరుణ, ప్రేమ, నిరహంకారం, విశ్వాసం, శరణాగతి యిత్యాది గుణాలు కలిగి ఉంటుంది అన్న గురువు మాటలకు, మరి "ఏ శక్తి" గెలుస్తుంది. ఈ రెండింటిలో అని ఆసక్తిగా ప్రశ్నించాడు శిష్యుడు.

"నువ్వు ఏ గుణాలను బాగా పెంచి పోషిస్తే ఆ శక్తి విజియం సాధిస్తుంది" అని చెప్పి ధ్యానంలోకి వెళ్ళిపోయాడు గురువు.

Who Will Win ?

The Master slowly opened his eyes from deep meditation and started to converse with his disciple. " We have two forces within ourselves constantly at war.

One force is made of an army of qualities like Anger, Jealousy, Worry, Grief, Sorrow, Betrayal, Grouchiness, Vanity etc.

The second force is made of Humility, Joy, Kindness, Love, Trust, Simplicity etc.

The disciple quickly asked an eager question " Which one of these two forces will finally win Master ?"

"Which ever force you would sincerely patronize would always emerge victorious " replied the Master and went back into his meditation.

Transcendence is impossible through avoidance. Suppression is not transcendence. If you live with it, then you can transcend. In India, people have been taught to suppress. That is not transcendance. It is not possible. Every thought of yours is very divine.

- H.H.Sri V.V.Sridhar Guruji

సప్తఋషులు

"ఓం నమో ఋషిభ్యో నమః మునిభ్యో నమః

వేదపురాణ ఇతిహాసాలలో '7' అంకె ప్రాధాన్యంగా "సప్తపది, సప్తస్వరాలు, సప్తగిరులు, సప్త ప్రాకారాలు మనకు గోచరిస్తూ వుంటాయి. అయితే సప్తఋషుల గురించి మనం తప్పక తెలుసుకోవాలి.

ప్రతీ మన్వంతరంలోను సప్తఋషుల ప్రస్తావన మనకు కన్పడుతుంది. ప్రస్తుత మన్వంతరంలో సప్తఋషులుగా వున్న "కశ్యప, అత్రి, వశిష్ఠ, గౌతమ, జమదగ్ని, భరద్వాజ, విశ్వామిత్ర"ల గురించి మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

శతపథ బ్రహ్మాణం, వాయు పురాణంలో వీరి గురించి విస్తారంగా చర్చించారు. ఈ సప్తఋషులు వేదాధ్యయనపరులు, అత్యంత దివ్య శక్తి సంపన్నులు యజ్ఞ యాగాదులు చేస్తూ నిరంతరం ఈ పృథ్వీ మండలాన్ని రక్షిస్తూ వుంటారు.

వంశముల అభివృద్ధికి తోడ్పడుతున్న ఈ సప్తఋషులు ప్రాతస్మరణీయులు. వీర్ని ప్రతీరోజూ స్మరించడం వలన మనం ఇహ, పర బాధల నుండి విముక్తులవుతాము.

ఈ సప్త ఋషుల గురించి క్లుప్తంగా తెల్సుకుందాము. వారిని స్మరించడం వలన మనకుండే ప్రయోజనాలు తెలుసుకుందాము.

1) కశ్యప ఋషి

కశ్యప ఋషి వలన వంశములు వృద్ధి చెందినవి. నాగులు, గరుత్మంతుడు, ఆదిత్యులు అంతా వీరి సంతానమే. దైత్యులు కూడా వీరి సంతానమే. వినూత, కద్రువ భార్యలు. అత్యంత తపో శక్తి సంపన్నుడు. సాక్ష్యాత్తు నారాయణుడు "వామనావతారంగా" వీరికి జన్మించినాడు. కశ్యపుని స్మరించడం వలన "వంశ వృద్ధి" ఏర్పడుతుంది.

2) అత్రి మహర్షి

అత్రి మహర్షి భార్య అనసూయ. వీరిద్దరు అత్యంత తపః సంపన్నులు సాక్షాత్తు "దత్తాత్రేయుడు" కొడుకుగా పొందినవారు. సీతా దేవికి పతివ్రతా ధర్మాల గురించి వివరంగా చెప్పిన వారు.

వీరిని స్మరించడం వలన "ధర్మంగా సంచరించడం అలవడుతుంది".

3) వశిష్ఠ మహర్షి

ఇతని ధర్మపత్ని అరుంధతి. రామునికి "యోగం" నేర్పినవాడు. వీరి సంతానమే "యోగ వాశిష్ఠం"గా ప్రాచుర్యంలోనికి వచ్చినది. దేవతల చేత గురువుగా పూజింపబడుతున్న వాడు. "వీర్ని పూజించడం వల్ల జీవితంలో 'సమతుల్యత' ఏర్పడుతుంది.

4) గౌతమ మహర్షి

మంత్రద్రష్ట, ధర్మసూత్రాలు వ్రాసినవాడు. స్త్రీలధర్మాలు, ఆశ్రమ ధర్మాలు, సంస్కారాలు యిత్యాది 1000 సూక్తులతో మొట్టమొదటి "ధర్మసూత్రాలు" వ్రాసిన ప్రాజ్ఞుడు.

అనేక ప్రాయశ్చిత విధానాలు తెల్పినవాడు గంగను భువికి తెప్పించిన ఘనుడు. ఈతని పేరు మీదే 'గోదావరి' ఏర్పడినది. దేశాన్ని క్షామాన్నించి రక్షించినవాడు. ఇతని ధర్మపత్ని "అహల్య వీర్ని స్మరించడం వల్ల అకుంఠిత దీక్ష, పాప ప్రక్షాళన" జరుగుతుంది.

5) జమదగ్ని

వీరి ధర్మపత్ని "రేణుకాదేవి". వీరి కొడుకు "పరుశు రాముడు" అతిథి సత్కార్యములు బాగా చేసినవాడు. అత్యంత తపఃశక్తి కల్గినవాడు. "రేణుకాదేవి"ని తిరిగి బ్రతికించిన వాడు. పరుశురాముని అత్యంత వీరుడుగా చేసిన వాడు.

వీరిని స్మరించడం వల్ల ''పరుశరాముని'' ఆశీర్వాదం లభిస్తుంది.

6) భరద్వాజ మహర్షి

ద్రోణాచార్యుని తండ్రి, ఇతని ధర్మపత్ని సుశీల. అత్యంత ప్రతిభావంతుడు, వేదాలను జిజ్ఞాసన వట్టినవాడు. అస్త్ర, శస్త్రములందు అత్యంత ప్రావీణ్యం పొందినవాడు. వైమానిక శాస్త్రాన్ని రచించినవాడు. సీతారాములు వనవాసరీకంలో ఈయన ఆశ్రమాన్ని దర్శించి దీవెనలు పొందినవారు. వేదమంత్రాలు, ధర్మసూత్రాలను దర్శించినవాడు, నిగర్వి.

వీరిని స్మరించడం వల్ల వరివర్తన, రక్షణ ఏర్పడుతుంది.

7) విశ్వామిత్ర మహర్షి

గాయత్రి మంత్రద్రష్ట, శ్రీరాముల గురువు, శ్రీరామ లక్ష్మణులకు 'బల, అతిబల విద్యలను బోధించినవాడు శ్రీరాముని చేత యాగ సంరక్షణ చేయించిన దిట్ట. త్రిశంకు స్వర్గాన్ని నిర్మించినవాడు. 'సత్యవాక్య' పాలన యొక్క ఉన్నతిని 'హరిశ్చంద్రుడు' చేత తెలియచేసిన ఋషి. సాధనతో ఒక వ్యక్తి బ్రహ్మర్షిగా మారడం అన్నది ఈయన చరిత్రవలన తెలుస్తుంది. ఈయనను విశ్వానికే మిత్రుడు అంటారు.

ఈయన్ని స్మరించడం వల్ల "సాధనలో పరిపక్వత" చెందడం, గాయత్రీ కటాక్షం లభిస్తాయి.

ఈ సప్తఋషుల గురించి ఎంత చెప్పినా కూడా తక్కువే. ప్రతీ ఒక్కరు వీరి గురించి పరిపూర్ణంగా తెలుసుకోవాలి. వీర్ని రోజూ ప్రార్థించాలి. అప్పుడే మనకి ''ఋషిరుణం'' కొద్దిగనైనా తీర్చిన వాళ్ళమవుతాం.

"నమ ఋషిభ్యో, మంత్రకృద్భ్యో,
మంత్రపతిద్భ్యోమామా ప్రషయో మంత్రక్రతో
మంత్రపతయే దుర్మాహా ప్రమిషీన్మంత్ర కృతో
మంత్రపతీ ..."

సాధన

నంతానం కల్గడానికి, నంతానం వృద్ధిలోకి రావడానికి దత్తస్తోత్రం చేస్తే మంచిది. అందుకే ఈసారి సుదర్శన జ్యోతి పాఠకులకు 'దత్తశ్లోకం" అందిస్తున్నాం. భక్తి శ్రద్ధలతో, అకుంఠితమైన నమ్మకంతో సాధన చేస్తే సత్ఫలితాలు త్వరగా లభ్యమవుతాయి. దత్తాత్రేయ స్వామిని "స్మర్తుగామి" అంటారు. అంటే తలచిన వెంటనే కోరికలు నెరవేర్చే వాడని అర్థం.

ఓం దిగంబరాయ విద్మహే
అవధూతాయ ధీమహి!
తన్నః దత్త ప్రచోదయాత్.

దూరీకృత పిశాచార్తిం
జీవయిత్వామృతం సుతం
యో భూద భీష్టదః
పాతు సనః సంతాన వృద్ధికృత్

ఓం దిగంబరాయ విద్మహే
అవధూతాయ ధీమహీ
తన్నః దత్త ప్రచోదయాత్

పైన చెప్పిన గాయత్రి, శ్లోకం శ్రద్ధతో పఠించి ఫలితాలను పొందగలరు.

Sadhana

Datta Stotram is considered very good for couples desirous of having children.

In this edition of Sudarsana Jyoti we are publishing "Datta Slokam". When one prays to Lord Dattatreya with faith and devotion, all the desires are fulfilled. Lord Dattatreya is also called "Smartugaami". It means, He fulfills the desires as you think of Him.

Om Digambaraaya Vidmahe
Avadhootaaya Dhimahi
Tanna Datta Prachodayaat.

Doorikruta Pisaachaartim
Jeevayitwa Mrutam Sutam
Yo Bhoodabhishtadaha Paatu Sanaha
Santaana Vriddhi Krut

Om Digambaraaya Vidmahe
Avadhootaaya Dhimahi
Tanna Datta Prachodayaat

The Gayatri as given here may be chanted with devotion and faith to reap good benefits

శనిస్తోత్రం

శని దశ, అంతర్దశలు జాతకంలో నడుస్తున్నప్పుడు శనిదోషకారిగా వున్నప్పుడు శనైశ్చర్య ప్రీతర్యర్థం, అనేక జపాలు, దానాలు చేస్తూ ఉంటారు.

అందరూ సులువుగా జపించుకోవడానికి వీలుగా శని భగవానుని నామాలను అందచేస్తున్నాము.

కోణస్థ, పింగళ, బభ్రు, క్రిష్ణ, రౌద్ర, అంతక, యమ, సౌరి, శనైశ్చర, మంద

ఈ పై 10 నామాలను "పిప్పలాద మహర్షి" మనకి అందచేస్తారు. వీటిని పఠించడం వలన "శని భగవానుడు సంతృప్తి చెంది ఆశీర్వదిస్తాడు.

ఈ నామాలనే శ్లోక రూపంలో కూడా పఠించవలెను.

1. **నమస్తే కోణ నంస్థాయ పింగళాయ నవెూస్తుతే**
   నమస్తే బభ్రు రూపాయ కృష్ణాయా చనవెూస్తుతే॥
2. **నమస్తే రౌద్ర దేహాయ నమస్తే చాంతకాయా**
   నమస్తే యమ నంజ్ఞాయ నమస్తే సౌరయే విభో ॥
3. **నమస్తే మంద నంజ్ఞాయ శనైశ్చర నవెూస్తుతే**
   ప్రసారం కురుదేవేశ, దీవన్య ప్రణత న్యచ ॥

Sani Stotram

It is a usual practice to offer prayers and do chanting of Sani Mantras, when one goes though the period of Saturn.

Here is a simple chanting of 10 names of Sanaischara(Saturn) for your daily prayers.

Konastha, Pingala, Bibru, Krishna, Roudra, Antaka, Yama, Sauri, Sanaischara, Manda

These 10 divine names have been given to us by Pippalada Maharshi. Chanting these 10 names bestows us with the blessings of Lord Sani .

We can chant these names in the form of a stotra too as follows :

(1) Namaste Kona Samsthaaya
Pingalaaya Namostute
Namaste Babru Roopaaya
Krishnaayacha Namostute

(2) Namaste Roudra Dehaaya
Namaste Chaantakaaya Cha
Namaste Yama Sangyaaya
Namaste Sauraye Vibho

(3) Namaste Manda Sangyaaya
Sanaischara Namostutue
Prasaadam Kuru Devesa
Deenasya Pranatasya Cha

ఆధ్యాత్మిక కథ

ఒక ఊరి నూతిలో రెండు కప్పలు జీవిస్తున్నాయి. ఒక రోజు ఒక కప్ప అంది "అలా బయటకు వెళ్ళి తిరిగి వద్దామా' అని.

వెంటనే రెండో కప్ప గాబరాగా అంది. నీకేమైనా పిచ్చా! నేను ఈ నూతిని వదిలి బయటకు రావడమా. నేను అలా వస్తే ఈ ఊరు ఏమైపోతుంది? ఈ ఊరి ప్రజలందరూ తిండి లేక చచ్చిపోతారు, తొలి రెండో కప్ప ఆశ్చర్యంగా "ఏమిటీ, నువ్వు బయటకు వస్తే ఈ ఊరికి అరిష్టమా? అదెలా?

'అవును ఈ నూతిలో వుండి నేను చేస్తున్నదేమిటి? క్రిందికి, మీదికీ తిరుగుతూ నీటిని కలియదోడతాము. దానివలన ఈ నూతిలో మట్టి తొలగి నీరు ఎప్పుడూ ఊరుతూ వుంటుంది. దీనివలన ఈ ఊరి ప్రజలు నీటి ఎద్దడి లేకుండా పంటలు పండించుకుంటున్నారు. అదే నేను బయటకు వస్తే వీళ్ళందరికీ నీరు లేక ఇబ్బంది పాలవుతారు' అంటూ ఈదుకుంటూ పోయింది.

చూశారా! మనలో చాలా మంది ఈ కప్ప (మండూకం)లా ఆలోచిస్తాము, నా వలనే అంతా అవుతోంది. నేను లేకపోతే నా వాళ్ళంతా ఏమవుతారు. నా వలనే అందరికీ మేలు జరుగుతోంది అని మూర్ఖంగా ఆలోచిస్తాము.

మనందరం ఈ అజ్ఞానంలోంచి బయటపడాలని ఈ క్రింది శ్లోకం ద్వారా గురుదేవులని ప్రార్థిద్దాము.

"అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా

చక్షుర్ మీలితం యేన తస్మైశ్రీ గురవే నమః"

Two Frogs

There were two frogs living in a well. One day one of the frogs proposed, "Shall we go out into the village and come back?"

Immediately the second frog grew frantic and exclaimed, " have you gone mad? You mean I am going out, leaving this well ? If I go out, do you understand what will happen to the village ? There will be famine all throughout !" The first frog was surprised and continued, "How is it possible that if you go into the village, there will be so much of calamity ?". "Yes !" said the second frog and continued, " You see, I as jump up and down this water in the well, I am ensuring that the sand beneath is maintained loose. That ensures that the water is always flowing into the well from its bed. So the people are able to get sufficient water to drink and water their crops. Suppose I go out, the sand and silt will seal the well bed and there will be no further water coming into the well. All the villagers will suffer if I leave this well." Thus saying the frog jumped and swam across the water.

Many people amongst us have a thinking like this frog. They feel that they are the doers and are indispensable. They feel everything is initiated by them and are always concerned about what happens to their kith and kin during their absence. They feel that they are responsible for the good happening to the world around.

Let us all chant this slokam at the lotus feet of our Master, to get out of such thinking :

Om Agyana Timirandhasya
Gyananjana Salakaya

Chakshur Militamyena
Tasmaisri Gurave Namaha

క్షేత్ర మహిమ

గరుత్మంతుని తపస్సునకు మెచ్చి మహావిష్ణువు వెలసిన క్షేత్రంగా తమిళనాడు నందలి "అంతలి" క్షేత్రం ప్రసిద్ధి చెందినది. నరసింహావతారమందు హిరణ్యకశిపుడు హరి ఎక్కడ కలడని ప్రశ్నించినపుడు

ఇందుగల డందు లేడను
నందేహము వలదు చక్రి నర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రహని వింటే !

హరి సర్వవ్యాపి అని పలికిన ప్రహ్లాదుని చూచి హిరణ్యక ఆగ్రహరంతో ఈ స్తంభమునందు గలడా అని ప్రశ్నించినపుడు మహావిష్ణువు నరసింహావతారము దాల్చి హిరణ్యకశిపుని వధించాడు.

అట్లే గజేంద్రుని మొరవిని
"నరికింజెప్పడు శంఖచక్రయుగముంజేదోయి
పరివారంబును జీరదభ్రగాపతిం - బన్నింప డాకర్ణికాం
తర ధమ్మిల్లము జక్కనోత్తడు వివాదప్రోద్ధత
పరిచే లాంచలనున వీడడు గజప్రాణ వనోత్సాహిడై

మహావిష్ణువు సపరివారము వీడి హుటాహుటిన వచ్చి గజేంద్రుని రక్షించెను. ఈ రెండు సందర్భాలలో తపము వదలి స్వామి వెళ్ళినందుకు మనస్తాపం చెందిన గరుత్మంతుడు ఈ అంతిలి క్షేత్రమునకు వచ్చి ఘోరతపస్సు చేసెను. స్వామి గరుత్మంతుని తీవ్ర తపస్సునకు సంతోషించి ప్రత్యక్షమైన కారణమడిగెను. గరుత్మంతుడు పై కారణము చెప్పి తన మనస్తాపం తీర్చమని కోరెను. అప్పుడు మహావిష్ణువు తన ఒడిలో లక్ష్మీదేవితో దివ్యదర్శనమిచ్చెను. స్వామి దివ్యదర్శనంతో పరమానంద భరితుడైన గరుత్మంతుడు ఈ క్షేత్రమున వెలసి భక్తులందరికీ దివ్య దర్శనము కలుగజేయవలసినదిగా ప్రార్థించెను. గరుత్మంతుని తపస్సు మూలంగా ఈ ప్రదేశం పరమ పవిత్రమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందినది.

ప్రముఖ మాధవచార్యులైన శ్రీ వ్యాసరాజర్ ఈ క్షేత్రానికి వచ్చినపుడు గరుడ ఆకారంలో ఉన్న కొండపై స్వామిని దర్శించెను.

ఇంత పవిత్రమైన క్షేత్రం విల్లుపురం తిరుక్కోవిలూర్ దారిలో అరకందనల్లూర్ స్టేషన్‌కు సమీపంలో ఉంది. ఈ క్షేత్రములోని మూర్తి చిన్నదైనా కీర్తి పెద్దది.

Kshetra Mahima - Antali

Lord Narayan was very please with the penance done by Garuda and manifested in this holy place called Antali in Tamil nadu. When Hiranya asked, "where do I find Hari?". Prahlada replied "Have no doubt ! Hari is here, Hari is there, where ever you search for Him, He is there. He is omni present". Hiranya in rage asked, "is He in this pillar ?" And Lo ! There came out Sri Hari directly from Vaikuntam, breaking out from the Pillar to kill Hiranyakasipu.

In another instance Lord Vishnu, came hurriedly from Vaikunta, to save Gajendra-the elephant from the deadly jaws of a crocodile. The Lord was unmindful of his usual attire and his paraphernalia.

In both these instances, Lord Vishnu left Vaikuntam abruptly. This made Garuda very sad, and he came to Antali to do a severe penance. Lord was very pleased by Garuda's penance in this holy Antali and enquired regarding the special reason behind it. Garuda expressed his disappointment because of Lord's sudden exit from Vaikuntam in the above mentioned two situations. Lord appeared with Mahalakshmi in His lap. The very sight of the Lord with Mahalakshmi made Garuda very happy. He requested the Lord to extend His grace on all the devotees visiting this Holy place. Lord blessed Him. Antali, thus became a very pious pilgrimage with Garuda's prayers.

The great seer Madhwacharya Sri Vyasarajar had a vision of the Lord on the Hill which was in the shape of Garuda.

Antali is near Arakandanallu station on the way to Villipuram- Tirukkovel.

Though the idol in this holy shrine is a small one, it enjoys a big fame.





SAY it ! DO I HAVE FAULTS?

PEOPLE WITH LOTS OF ENERGY TEND TO BE ARROGANT. A STUBBORN CLOSE MINDED PERSON ISN'T WILLING TO HAVE HIS FAULTS POINTED ... BECAUSE OF THIS HE WILL BE ALONE AND WITHOUT HELP.

Uh... NO...

Saib

A CAPABLE MAN EMPLOYS OTHERS SO THAT WHEN HE GETS OLD, HIS EFFECTIVENESS WILL NOT GO INTO DECLINE.

ARROGANT PEOPLE ARE STUBBORN AND IGNORANT. THE HIGHEST REALM OF DAOISM IS BLUNTING THE EDGE, DISENTANGLING ONESELF AND MAINTAINING A COMMON APPEARANCE.

THE DIFFICULTY IN RULING A COUNTRY LIES NOT IN EXHIBITING ONE'S OWN TALENT, BUT IN RECOGNISING THE TALENTS OF OTHERS

సుదర్శన జ్యోతి వార్తాలేఖ



Sudarsana Jyothi

News Letter

సుదర్శన జ్యోతి త్వరలో మాససంచికగా వెలువరించుటకు ప్రయత్నిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయము చేయకోరు వ్యక్తులు శ్రీ జ్వాలా సెంట్రల్ ట్రస్ట్ చిరునామాకి చెక్కులు గాని, యమ్.ఓ. గాని పంపగోరుచున్నాము.

ట్రస్ట్ యొక్క వార్తా విశేషాలు అందించే వార్తాలేఖ ఈ సుదర్శన జ్యోతి. మంచి మంచి ఆధ్యాత్మిక విశేషాలు, మీ సలహాలు మా ఎడిటోరియల్ ఆఫీసు చిరునామా కి పంపగలరు.

We are trying our best to make Sudarsana Jyothi Newsletter a monthly publication in the days to come.

Devotees and Patrons desirous of making a donation for the publication of Sudarsana Jyothi may send their contributions by way of Cheques or Money Orders to the Trust office. We also request the devotees and readers to actively participate by sending their articles and suggestions to the editorial office

Printed and Published by :
Sri Jwala Central Trust,
No.9, Sunshine Complex,
Lakdikapool, Hyderabad - 4
Andhra Pradesh, INDIA
Phone : 91 40 23234656
Website : www.jwala.org

Editorial Office :
Flat No. 23,
Sri Sai Krupa Apartments
Red Hills, Lakdikapool,
Hyderabad - 500004
Andhra Pradesh, INDIA
Email : jwalas@gmail.com
Phone : 91 9393 415 515

Sri Jwala Central Trust, Hyderabad  శ్రీ జ్వాలా సెంట్రల్ ట్రస్ట్, హైదరాబాద్